క్లుప్తంగా

రోడ్డుకు మరమ్మతు చేయండి

నార్నూర్: మండలంలోని ఎంపల్లి తండా వద్ద వర్షానికి కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేయాలని బీజేపీ నాయకుడు, న్యాయవాది బానోత్ జగన్‌నాయక్ అన్నారు. శనివారం కోతకు గురైన రోడ్డును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపల్లి తండా మీదుగా ఖడ్కి, లోకారి(కె), గాదిగూడ, పర్సువాడ మీదుగా ఆదిలాబాద్‌కు ప్రతిరోజు వందలాది మంది రాకపోకలు కొనసాగిస్తారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరారు. ఆయన వెంట గ్రామస్తులు హరిచంద్, పింటు, తదితరులు ఉన్నారు.

నేడు చర్చ వేదిక

ఆదిలాబాద్‌రూరల్: వర్తమాన రాజకీయాలపై ఆదివారం మావల మండల కేంద్రంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్‌లో చర్చవేదిక నిర్వహించనున్నట్లు ఆదివాసీ సంఘాల నేతలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో మాట్లాడారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న ప్రధాన్, కొలాం, తోటి, నాయక్ పోడ్, ఆంద్ తెగలకు రాజకీయాల్లో తగిన గుర్తింపు రావడం లేదన్నారు. చర్చ వేదికలో ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆదివాసీ తెగల నాయకులు దుర్వ నగేశ్, కొడప సోనేరావు, మర్సుకోల బాపురావ్, జనగం భీముడు, విష్ణు, పాండురంగ్, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో స్వచ్ఛతా హీ సేవ

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల పరిసరాలు శుభ్రం చేయడంతో పాటు హరితహారంలో భాగంగా మొక్కలను నాటి నీరు పోశారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భరద్వాజ, అధ్యాపకులు రాజ్ కుమార్, వీరస్వామి, రాజన్న, సుజయ్, అనిల్‌కుమార్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన భగవద్గీత పారాయణం

నేరడిగొండ: మండలంలోని కుమారిలో శ్రీగురుదేవ్ సేవా ఆశ్రమంలో శ్రీ శివానందా భారతి స్వామి ఆధ్వర్యంలో భగవద్గీత ప్రవచనాలను శనివారం ముగిసినట్లు శ్రీ గురుదేవ్ సేవ సమితి నిర్వాహకులు తెలిపారు. చివరి రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంకు వచ్చిన భక్తులందరికీ వివిధ గ్రామాల భక్తులకు శ్రీ గురుదేవ సేవశ్రమం నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



నృత్యం చేస్తున్న మహిళలు

బోథ్: మండల కేంద్రంలో వినాయక నిమజ్జనాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నిమజ్జనానికి ముందు జాతీయగీతం ఆలపించారు. అనంతరం భక్తి పాటలతో శోభాయత్ర నిర్వహించారు. లోకమాన్య యూత్, చైతన్య యూత్, విద్యార్థి యూత్, భగత్‌సింగ్ యూత్, అంబేద్కర్ యూత్ సభ్యులు నృత్యం చేశారు. సీఐ భీమేష్, ఎస్సై రాము పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా కుంకుమార్చన

బోథ్: మండలంలోని ధన్నూర్(బి) గ్రామంలో అంబేద్కర్ మాదిగ గణేష్ మండపం వద్ద మహిళలు కుంచమార్చన నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలి

ఉట్నూర్‌రూరల్: రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఉట్నూర్ జెడ్పీటీసీ చారులత రాథోడ్ అన్నారు. శనివారం టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి, నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు. తమకు అవకాశం ఇస్తే గెలుపు దిశగా ముందుకెళ్తామన్నారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి

తలమడుగు: సెర్ప్ ఆధ్వర్యంలో తీసుకున్న రుణాలతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని హైదరాబాద్ సెర్ప్ కార్యాలయ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్ అన్నారు. శనివారం మండలంలోని ఉండం, తలమడుగు, రుయ్యాడి, కజ్జర్ల గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న కిరాణం, టైలరింగ్, జనరల్ స్టోర్, పెయింట్ షాప్, సిమెంట్ షాప్‌లను పరిశీలించారు. సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రుణాలను చెల్లించి మళ్లీ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదిలాబాద్ చరణ్‌దా స్, బిట్ల గంగన్న, ఏపీఎం రాపెల్లి స్వామి, ర మేశ్, బాపురావు, స్వామి, ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

అతివలకు ఉపాధి.. ప్లాస్టిక్‌కు కట్టడి

- పట్టణంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు
- బయటి మార్కెట్‌తో పోల్చితే తక్కువ ధరకు అద్దెకు
- మరిన్ని బ్యాంకుల ఏర్పాటుకు కసరత్తు

పట్టణంలోని స్వయం సహాయక సంఘాలు 83
స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు 24,000



మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకు



స్టీల్ బ్యాంకులోని వస్తువులు

కైలాస్‌నగర్: స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అన్నివిధాల చేయూతనందిస్తోంది. స్వయం ఉపాధిని కల్పించడంతో పాటు, సొంతంగా వ్యాపారాలకు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలందజేస్తూ.. అండగా నిలుస్తోంది. అయితే ఇటీవల ప్లాస్టిక్ వినియోగం అధికమవుతుంది. పెళ్లిళ్లు, విందులు, ఇతరాత్ర శుభకార్యాలయాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగంతో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా పేరుకుపోతున్నాయి. దీంతో పర్యావరణానికి నష్టం వాటిల్లుతోంది. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే దిశగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కొత్తగా స్టీల్ బ్యాంకు పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీలు, అల్యూమినియం గిన్నెలు, ప్లేట్లు, గ్లాసులను అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటిని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు అద్దెకిస్తారు. బ్యాంకు విజయవంతమైతే మరిన్ని స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసేదిశగా మెప్మా కసరత్తు చేస్తోంది.

ప్లాస్టిక్ వినియోగానికి అడ్డుకట్ట

రోజురోజుకు పెరిగిపోతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు స్టీల్ బ్యాంకును అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణ మహిళ సమాఖ్యలో అందుబాటులో ఉన్నటువంటి నిధులు రూ.1.65,432లతో స్టీల్ గ్లాసులు, ప్లేట్లు, ట్రేలు, అల్యూమినియం గిన్నెలు, వంట పాత్రలు వంటి 17 రకాల వస్తువులు కొనుగోలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలోని ఓ మడిగిలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును ఈనెల 27న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, కమిషనర్ శైలజలు ప్రారంభించారు. పట్టణంలో జరిగే వేడుకల్లో ప్లాస్టిక్ వాడకుండా మహిళ సమాఖ్య సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. బయటి మార్కెట్‌లో కంటే తక్కువ ధరకు అద్దె ప్రతిపాదికన భోజనాలు, వంట పాత్రలను స్టీల్ బ్యాంకు ద్వారా అందజేయనున్నారు. పట్టణంలోని స్వయం సహాయక సంఘాల్లోని సభ్యుల ఇళ్లలో నిర్వహించే శుభకార్యాలయాన్నింటికీ ఇక్కడి నుంచే వీటిని తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. స్టీల్ బ్యాంకు నిర్వహించే వ్యాపారం, ఆదాయాన్ని అనుసరించి టెంట్‌లు, కుర్చీలు, బల్లలు ఇతర సామగ్రిని దశలవారీగా సమకూర్చుకునే దిశగా సభ్యులు దృష్టి సారిస్తున్నారు.

స్వయం ఉపాధికి దోహదం



పట్టణ మహిళ సమాఖ్యలోని సభ్యుల స్వయం ఉపాధి కోసం ఎన్నో వ్యాపారాలు చేస్తున్నాం. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడేలా కొత్తగా స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేశాం. పట్టణంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ ఇళ్లలో జరిగే వేడుకలకు వీటిని వినియోగించాలని కోరుతున్నాం. భవిష్యత్‌లో మరిన్ని స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేస్తాం. తద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉపాధికి దోహదపడుతుంది.

– ఉమాదేవి, స్టీల్ బ్యాంకు నిర్వాహకురాలు

బంగారుగూడ అభివృద్ధికి కృషి

- మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్



ఇంటి పత్రాలు అందజేస్తున్న జోగు ప్రేమేందర్

కై లాస్‌నగర్: పట్టణంలోని బంగారుగూడ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శనివారం ఇంటింటికీ తిరుగుతూ.. ఇంటి నంబర్ల పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రూ. 2 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. కాలనీలోని 1500 ఇళ్లకు ఇంటి నంబర్లు కేటాయించి వాటి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయం అందించి సొంతింటి కలను నురవేరుస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, కమిషనర్ శైలజ, వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి హుస్సేన్

బోథ్: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని బోథ్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి.హుస్సేన్ అన్నారు. బధిరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పార్డి(బి) గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యాహక్కు, బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలన, మోటారు వెహికిల్ చట్టాలను వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి పంద్రం శంకర్, ప్రధానోపాధ్యాయులు ఎట్టం రాములు, తొడసం భూమన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జవానుకు ఘనస్వాగతం



మహేందర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

బోథ్: ఆర్మీలో 17 ఏళ్లపాటు జవానుగా విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ పొంది సొంత గ్రామానికి వచ్చిన మల్లెపూల మహేందర్‌కు బోథ్‌వాసులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. బస్టాండ్ నుంచి ఇంటి వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ అధ్యాపకులు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, రావుల శంకర్, ఆర్‌టీవీ ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

'లబానా' నాయకుల ముందస్తు అరెస్టు



అరెస్టు చేసిన నాయకులతో పోలీసులు

నేరడిగొండ: చలో కామారెడ్డి ఏక్తా ర్యాలీకి వెళ్లకుండా లబానా నాయకులను శనివారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. లబానా నాయకులు మాట్లాడుతూ.. తమను ఎస్టీ జాబితాలో కలుపుతామని 2015లో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి మాట తప్పరని ఆరోపించారు. 40- 50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. 1977కి ముందు ఎస్టీ జాబితాలో ఉంటే అక్రమంగా తొలగించారని మండిపడ్డారు. శాంతియుతంగా చేస్తున్న ర్యాలీకి ప్రభుత్వం ఆటంకం కలిగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో సాబ్లే కేవల్ సింగ్, సాబ్లే సంతోష్ సింగ్, న్యాల్ సింగ్, జగదీష్, ప్రకాష్, జై సింగ్, నారాయణ్ సింగ్, కర్తార్ సింగ్, కపూర్ సింగ్, రమేశ్ పాల్గొన్నారు.

బోథ్: కామారెడ్డి జిల్లా కేంద్రంలో మథుర లబానాల బహిరంగ సభకు వెళ్తున్న నాయకులను బోథ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు కై లాస్‌సింగ్ మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, తమను ఎస్టీలో చేర్చేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. గుర్రాలతండా సర్పంచ్ చవాన్ సక్కారాం, జిల్లా సలహాదారుడు అమర్ సింగ్, గురుజార్ సింగ్, గులాబ్ సింగ్ ఉన్నారు.

ఇంద్రవెల్లి: కామారెడ్డిలో నిర్వహించిన లబానా సమాజ్ గర్జనకు ఇంద్రవెల్లి మండలంలోని నాయకులు తరలివెళ్లకుండా పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేసి సేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన వారిలో లబానా సమాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పడ్వాల్ హుసార్‌సింగ్, ఇంద్రవెల్లి వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, ఇందల్‌సింగ్, విజయ్‌సింగ్ ఉన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన



నార్నూర్: నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

నార్నూర్: అంగన్‌వాడీల సమ్మె శనివారం 20వ రోజుకు చేరింది. మండలంలోని ప్రధానరోడ్డుపై పొర్లు దండాలతో నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా ఉందన్నారు. పని తగ్గ వేతనం ఇవ్వడంతో పాటు సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకురాలు పంచశీల, దేవిక, పంచపూల, కవిత, నిర్మల, సుగుణ, మల్లు పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలో అంగన్‌వాడీలు పొర్లు దండాలతో శనివారం నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనం పెంచాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, అంగన్‌వాడీలు సుజాత, గంగుబాయి, మీరాబాయి పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. శనివారం సమ్మె శిబిరంలో పొర్లు దండాలు పెట్టి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆత్రం నాగుబాయి, ఆత్రం బాగుబాయి, సుభద్ర, పెంటుబాయి, కుశవర్త, సులోచన, నందా, అనిత, కమలాబాయి పాల్గొన్నారు.

సిరికొండ: వేతనాలు పెంచి, సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేశారు. శనివారం మండల కేంద్రంలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. 20 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కుమురంభీం విగ్రహం ఏర్పాటు చేస్తాం



సమావేశమైన ఆదివాసీలు

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి మండల కేంద్రంలో కుమురంభీం విగ్రహం ఏర్పాటు చేస్తామని ఆదివాసీ రాయిసెంటర్ల సార్‌మెడీలు తీర్మానం చేశారు. శనివారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా దర్బార్ హాల్‌లో గ్రామ పటేళ్లు, ఆదివాసీ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. కాంస్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. విగ్రహ ఏర్పాటుకు కావాల్సిన నిధులను సేకరించాలన్నారు. కార్యక్రమంలో రాయిసెంటర్ సార్‌మెడీలు మెస్రం వెంకట్‌రావ్, మెస్రం చిన్ను, తుంరం జుగాదిరావ్, ఆదివాసీ సంఘాల పెద్దలు సిడాం భీంరావ్, అర్కఖమ్ము, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు గోడం గణేష్, ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావ్, కోట్నాక్ భారీక్‌రావ్, మెస్రం శేఖర్ పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో వివిధ ట్రేడ్‌లలో శిక్షణ పొందేందుకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. 8 నుంచి 10వ తరగతి చదివిన అభ్యర్థులు అర్హులని, క్యాస్ట్, బోనఫైడ్, టీసీ ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 8లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని ఐటీఐ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఐటీఐ ప్రిన్సిపాల్ రమేశ్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు రిజిస్ట్రేషన్ కాపీతో ఒరిజినల్ సర్టిఫికెట్లతో అక్టోబర్ 9న కళాశాలలో హాజరు కావాలన్నారు.

ఆశ కార్యకర్తల రాస్తారోకో

నార్నూర్: ఆశ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని శనివారం మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆశలు మాట్లాడుతూ.. కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన చేపడుతామన్నారు. కార్యక్రమంలో జ్యోతి, నిర్మల, లక్ష్మిబాయి పాల్గొన్నారు.

భూమిపూజ

తాంసి: తాంసి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించే సీసీరోడ్డు నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. ఎంపీ నిధులు రూ.3 లక్షలతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి ప్రారంభించారు.

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించే అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి సర్పంచ్ లింబాజీ భూమిపూజ చేశారు.

మధ్యాహ్నభోజన కార్మికుల మానవహారం



నిరసన తెలుపుతున్న ఎండీఎం కార్మికులు

ఆదిలాబాద్‌టౌన్: పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించాలనే డిమాండ్‌తో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని కుమరం భీం చౌక్‌లో కార్మికులు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం సరికాదన్నారు. కార్యక్రమంలో లింగాల చిన్నన్న, కార్మికులు నర్సమ్మ, రేఖ, మీరాబాయి పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి



అధికారులతో సమావేశమైన సర్పంచ్

ఇంద్రవెల్లి: గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కోరెంగా గాంధారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ అధికారులతో సమావేశమయ్యారు. స్వచ్ఛత, అభివృద్ధిపై చర్చించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ టేహరే గణేష్, ఈవో సంజీవ్‌రావ్, ఎంపీటీసీ గిత్తే ఆశబాయి, మాజీ సర్పంచ్ కోరెంగా సుంకట్‌రావ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

బోథ్: మండలంలోని పొచ్చెర గ్రామంలో జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య శనివారం పత్తి, సోయా పంటలను పరిశీలించారు. పత్తి, సోయా పంటలకు సోకుతున్న తెగుళ్లపై రైతులకు పలు సూచనలు చేశారు. వాతావరణ మార్పుల వల్ల సోయా పంటలో తెగుళ్లు వచ్చాయన్నారు. ముందస్తుగా గుర్తించి మందులను పిచికారీ చేస్తే నివారించుకోవచ్చన్నారు. ఆయన వెంట ఏఈవో జక్క సంతోష్, రైతులు ఉన్నారు.

హనుమాన్ అఖండ పారాయణం

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్ కాలనీలో గల దక్షిణామూర్తి పంచముఖి హనుమాన్ ఆలయంలో నిర్వహిస్తున్న అఖండ పారాయణం కొనసాగుతోంది. ఇందులో భాగంగా శనివారం దుర్గంట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కిరణ్ యాదవ్, విగ్నేశ్వర్, శ్రీధర్ పాల్గొన్నారు.

ఉపన్యాస పోటీలు

ఎదులాపురం: స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పచ్చదనం, పరిశుభ్రతపై ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ జలగం అనిత స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

గ్యారంటీ హామీలు అమలు చేస్తాం



కుక్కర్ అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కైలాస్‌నగర్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇవ్వడంతో పాటు ఏఐసీసీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలను పక్కాగా అమలు చేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని చిల్కూరి లక్ష్మినగర్, డాల్డా కంపెనీ, అంబేద్కర్‌నగర్, ఖోజా కాలనీ మహిళలకు కుక్కర్లు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని కోరారు.

బీఆర్ఎస్‌తోనే ఆదివాసీ గ్రామాలు అభివృద్ధి



మాట్లాడుతున్న అనిల్ జాదవ్

గుడిహత్నూర్: బీఆర్ఎస్‌తోనే ఆదివాసీ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. మండలంలోని మచ్చాపూర్ పరిధిలోని కొలాంగూడలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళానికి హాజరయ్యారు. సీఎం కేసీఆర్ లాంటి వ్యక్తి ఒకరు ఉంటే చాలని, ఆయన చేపట్టిన పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. సర్పంచ్ సంగీత గుణవంత్ రావ్, తిరుమల్ గౌడ్, బేర దేవన్న, కేంద్రే మాధవ్, జాదవ్ రమేశ్, ప్రతాప్ సింగ్, రవి నాయక్, ఇమ్రాన్‌ఖాన్, తాహెర్ ఖాన్, భీంరావ్ పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఆగ్రహం



మాట్లాడుతున్న ఎంపీపీ భరత్

గుడిహత్నూర్: మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు ఎందుకు రావడం లేదని ఎంపీపీ భరత్, జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం పూర్తి కాకుండానే వెళ్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సునీతను ఆదేశించారు. అనంతరం ఎంఈవో నారాయణ, ఎంపీవో లింగయ్య, మండల వ్యవసాయాధికారి రేవతి, ఏఈపీఆర్ కుందన్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ గౌతం, ఈజీఎస్ ఏపీవో సుభాషిణి, మిషన్ భగీరథ ఏఈ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ పాల్గొని ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో సభ్యులు కోవ లక్ష్మీ, షగీర్‌ఖాన్, తోషం సర్పంచ్ దస్రు పటేల్, పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వెలకట్టలేనివి

నేరడిగొండ: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వెలకట్టలేనిదని ఉమ్మడి జిల్లా తపాలా పర్యవేక్షకుడు అనిల్ కుమార్ అన్నారు. శనివారం నామట్టి.. నాదేశం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్వాతంత్ర్య సమర యోధురాలు ఏలేటి గంగమ్మ ద్వారా మట్టిని సేకరించారు. అనంతరం ఆమెను సన్మానించారు. ఎంపీపీ రాథోడ్ సజన్, సబ్‌పోస్ట్ మాస్టర్ మహేశ్‌రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జైనథ్: అమరుల వీరుల త్యాగాల గుర్తుగా తపాలా శాఖ ఆధ్వర్యంలో మేరా మిట్టీ.. మేరా దేశ్ కార్యక్రమంపై జైనథ్, నిరాల, తరోడ గ్రామాల్లో శనివారం ర్యాలీ నిర్వహించారు. జైనథ్ గ్రామం నుంచి మట్టిని ఆదిలాబాద్ సబ్ డివిజన్ తపాలా ఇన్‌స్పెక్టర్ సుజిత్ కుమార్ సేకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవన్న, ఉప సర్పంచ్ రాకేశ్‌రెడ్డి, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఆదిలాబాద్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆదిలాబాద్ : కె.రమేష్ - 8019715058
బోథ్ : ఖాజా మొయినోద్దీన్ - 7997958184
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899